ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన గ్యార జగన్

ఓయూ డివిజన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరిస్తున్న గ్యార జగన్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 15: ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసీపీగా గ్యార జగన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏసీపీగా వ్యవహరించిన సైదయ్యను బదిలీ చేసి ఆ స్థానంలో గ్యార జగన్‌ను బదిలీ చేస్తూ డీజీపీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంబర్‌పేట పోలీస్ ట్రైనింగ్ కాలేజీ నుంచి ఇక్కడికి బదిలీ అయిన జగన్ గతంలో ఓయూ పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణకు ఎక్కడా రాజీపడబోమన్నారు. నేరాలను అదుపులో ఉంచి, ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

18న జాతీయ సెమినార్

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 15: సిటిజెన్స్ లీగల్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 18న 'ప్రజాస్వామ్యంలో న్యాయం దాని ప్రాముఖ్యత' అనే అంశంపై నాంపల్లిలోని మదీనా ఎడ్యుకేషన్ సొసైటీలోని నెహ్రూ ఆడిటోరియంలో ఒక్కరోజు జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు సీఎల్ఏ అధ్యక్షుడు మీర్జా యూసుఫ్ బేగ్ అన్నారు. ఈ మేరకు గురువారం గన్‌ఫౌండ్రీలోని మీడియా ప్లస్ ఆడిటోరియంలో సీఎల్ఏ ఉపాధ్యక్షులు ఖాజా ఆసిఫ్ అహ్మద్, డాక్టర్ మతీనుద్దీన్ ఖాద్రీలతో కలిసి ఆయన మాట్లాడారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



జోనల్ కమిషనర్, డిప్యూటీ వేయర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర

బేగంపేట్/సికింద్రాబాద్, ఫిబ్రవరి 15: రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ చీర సుచిత్ర పేర్కొన్నారు. గురువారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు సమస్యలపై ఓ వినతిపత్రాన్ని అందజేశారు. రాణిగంజ్‌లోని విక్టోరియాగంజ్‌లో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.రాణిగంజ్‌లోని తెలంగాణ టూరిజం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో మల్టీలెవల్ పార్కింగ్ అందుబాటులోకి తీసుకొస్తే వాహనాల పార్కింగ్ సమస్య ఉండదన్నారు. పాన్ బజార్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌పైన మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ 40 శాతం వరకు తక్కువగా ఉన్నారని వారిని పూర్తిగా నియమించి పారిశుద్ధ్య పనులు మెరుగు పరచాలన్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహం చుట్టు ఆక్రమణలు పెరిగిపోవడంతో ట్రాఫిక్ సమస్యల ఏర్పడుతున్నాయని వాటిపై దృష్టి సారించాలని ఆమె కోరారు

సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ పర్యటన

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మహ్మద్‌గూడ ప్రాంతంలో కార్పొరేటర్ సామల హేమ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల ఫిర్యాదు మేరకు సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా నూతన పైపులైన్ ప్రతిపాదనలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు అనంతరం ఆమె మాట్లాడుతూ..డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య,జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరాటే రాజు,జకీర్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌గూడలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సామల హేమ, అధికారులు

రాజకీయంగా బలోపేతం కావాలి

మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు, పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్క కొమరయ్య

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 15: మహేంద్రాహిల్స్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో గురువారం మేడ్చల్ మండల్, టౌన్ మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని బీజేపీ నాయకులు, పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్క కొమరయ్య సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మట్లాడుతూ...మున్నూరు కాపు సంఘం రాజకీయంగా బలోపేతం కావాలని, పార్టీలకు అతీతంగా మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసి మన సామాజిక వర్గ అభ్యర్థులను గెలిపించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సురేష్ పటేల్, ప్రధాన కార్యదర్శి వీరేష్ పటేష్, మేడ్చల్ టౌన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వారాల పూర్ణచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి గోపాల్ పటేల్, సంఘ కార్యావర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామక్రిష్ణ

బొల్లారం, ఫిబ్రవరి 15: కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధి తిరుమలగిరిలోని పలు కాలనీలు,బస్తీల్లో భూగర్భ డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులకు బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామక్రిష్ణ రూ.20లక్షల 40 వేలు, సీసీ రోడ్డు పనులకు రూ.33 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వార్డు పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్,శ్రీనివాస్,శ్యామ్,శ్రీధర్ రెడ్డి, పవన్ కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

బంజారాల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఎస్ఆర్‌నగర్ బాపూనగర్ బస్తీలో ఘనంగా నిర్వహించారు. బస్తీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో బస్తీ అధ్యక్షుడు హరిసింగ్ జాదవ్‌తో పాటు బస్తీ వాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి జాతీయ కార్యదర్శి పి.వి.రవిశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

– అమీర్‌పేట్, ఫిబ్రవరి 15

రాష్ట్రంలో కుల, మత గణన నిర్వహించాలి

ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్



సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేస్తున్న దళిత క్రైస్తవ దండోరా నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 15: తెలంగాణ రాష్ట్రంలో కుల గణనతో పాటు మత గణన కూడా చేపట్టాలని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు కోటి మంది దళిత క్రైస్తవులు ఉన్నారని, వారిని క్రైస్తవులుగా గుర్తించాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దండోరా రాష్ట్ర కన్వీనర్ కాశీ సతీశ్‌కుమార్, కూనదొడ్డి యిర్మయ్య, ప్రభాకర్, జూపాక వేణు తదితరులు పాల్గొన్నారు.

అర్థవంతంగా 'డిజైన్ యువర్ స్టోరీ'

'డిజైన్ యువర్ స్టోరీ' సెషన్‌లో వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం

అమీర్‌పేట్, ఫిబ్రవరి 15 : యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం బేగంపేట్‌లోని హోటల్ ఐటీసీ కాకతీయలో జరిగిన 'డిజైన్ యువర్ స్టోరీ' పేరుతో ప్రత్యేకమైన సెషన్ అర్థవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో కథ చెప్పడం, గృహాలంకరణ, రూపకల్పన చేసే వ్యక్తులు రచయిత, ఫొటోగ్రాఫర్ కరిష్మా మెహతా, డిజైన్ ఇన్‌ఫ్లుయెన్సర్ రిద్ధి ఖోస్లా జలాన్‌లు పాల్గొన్నారు. అనంతరం వివిధ సామాజిక రుగ్మతలకు సంబంధించి ప్రజలను ప్రభావితం చేస్తూ ఆయా సమస్యల పరిష్కారానికి వారు చేసిన కార్యకలాపాలను వైఎఫ్ఎల్‌వో చైర్‌పర్సన్ కీర్తి షాతో కలిసి వివరించారు.

నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 15: టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్ విజయవంతం అవడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రోత్సాహం ఎంతో ఉందని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయీస్ ఫెడరేషన్, టీఎన్జీవో కేంద్ర సంఘం పిలుపు మేరకు ఫిబ్రవరి 16న (నేడు) మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు యావత్ జిల్లా ఉద్యోగులు నాంపల్లిలోని జిల్లా కలెక్టర్ ఆవరణలో 'లంచ్ అవర్ డెమోన్‌స్ట్రేషన్'ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, సభ్యులు శంకర్, ముఖీం ఖురేషీ పాల్గొన్నారు.

సంగిశెట్టితో ముఖాముఖి

జీవితంలో ప్రత్యక్షంగా అనేక రకాల అనుభవాలను విద్యార్థి దశలోనే ఎదుర్కొన్న నేపథ్యంలో సాహిత్య రంగంలోని అంశాలను విభిన్న కోణంలో వెలికితీయాలన్న సంకల్పంతోనే తాను అవిరళ కృషి చేస్తున్నట్లు సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. గురువారం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో జరుగుతున్న గద్దర్ ప్రాంగణం(ఎన్టీఆర్ స్టేడియం)లోని రవ్వా శ్రీహరి వేదికపై సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్‌తో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపట్ల సుబ్బయ్య అధ్యక్షత వహించగా పి.నారాయణ రెడ్డి ముఖాముఖికి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, ప్రొఫెసర్ నాగేశ్వర్, ఉడారి నారాయణ, నిరంజన్, శ్రీధర్ పాల్గొన్నారు.

–కవాడిగూడ, ఫిబ్రవరి 15

అయోధ్యలో అన్నదానం

అయోధ్యను దర్శించుకునే భక్తులకు 'భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి' ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆలిండియా మజ్ మందిర్ అధ్యక్షుడు ఎం. రామరాజు, ఆదాయ పన్ను శాఖ కమిషనర్ బి.బాలకృష్ణ, లతా మా ఫౌండేషన్ చైర్మన్ మాధవి లత, వీహెచ్‌పీ తెలంగాణ జాయింట్ సెక్రటరీ డాక్టర్ శశిధర్ పేర్కొన్నారు. గురువారం ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యాలయం నుంచి అయోధ్యకు తరలి వెళ్లే నిత్యావసర సరుకుల లారీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్, కోశాధికారి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, ఫిబ్రవరి 15

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. స్పందించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంబంధిత అధికారులతో చర్చించి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 15

సర్టిఫికెట్ల అందజేత

లంగర్‌హౌస్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమా సిద్ధికీ, నాయకులు మాతంగి రమేశ్, శివశంకర్, సునంద, కోచ్ కె.సంజయ్‌లతో కలిసి సర్టిఫికెట్లను అందించారు.

– మెహిదీపట్నం ఫిబ్రవరి 15

నేటి సమ్మెను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న జి.రాంబాబుయాదవ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి15: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం (నేడు) నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని గురువారం భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ పిలుపునిచ్చారు. బాగ్‌లింగంపల్లిలోని బీఆర్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో ఉదయం 11 గంటలకు సమ్మె ఉందని కార్మికులు జెండాలు చేతబూని నినాదాలు చేసుకుంటూ పెద్ద సంఖ్యలో సభ వద్దకు రావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలి

టాలెంట్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వరలక్ష్మి

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 15: విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకుగాను టాలెంట్ ఫెస్ట్‌లు ఎంతగానో దోహదం చేస్తాయని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వరలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు కళాశాల కంప్యూటర్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాన్సీ డ్రెస్, రంగోలి, హేయిర్ స్టైల్, మెహందీ అండ్ పుడ్ ఫెస్ట్‌లలో పలు పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశామని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగం హెచ్‌వోడీ రాధ, ఇన్‌చార్జి సరిత, అధ్యాపకులు కల్పన, శోభ, జ్యోత్స్న, తుకారాం, మన్సూర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన హాస్యవల్లరి

'ఫ్రెండ్స్ కామెడీ క్లబ్' ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో 'సరదాగా నవ్వుకుందాం' పేరిట నిర్వహించిన హాస్యవల్లరి పలువురిని విశేషంగా అలరించింది. పలువురు హాస్య కళాకారులు కామెడీ నాటికలు ప్రదర్శించి రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో జెఎల్ నరసింహం, కవి కామేశ్వరరావు, ఎల్ఎస్ఆర్ మూర్తి, చలపతి, మల్లాది భాస్కర్, శ్రీరామ మూర్తి, సంస్థ నిర్వాహకుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

– ముషీరాబాద్, ఫిబ్రవరి 15

దళారులను సంప్రదించొద్దు

కాచిగూడ, ఫిబ్రవరి 15: అర్హులైన ప్రజలు 'గృహజ్యోతి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులను సంప్రదించవద్దనిగోల్నాక డివిజన్ ఎలక్ట్రికల్ ఏఈ డి.ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుంది, గోల్నాక డివిజన్‌లోని ప్రజలు ఆధార్‌కార్డు, విద్యుత్‌బిల్లు, తెల్లరేషన్‌కార్డు, ప్రజా పరిపాలన దరఖాస్తు రిసిప్ట్‌ను తీసుకురావాలని కోరారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

అబిడ్స్, ఫిబ్రవరి 15: ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన వాటన్నింటిని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. గురువారం నాంపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో పొందుపర్చడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కటి చొప్పున అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.

క్రీడాపోటీల పోస్టర్ ఆవిష్కరణ

క్రీడలతోనే యువతలో చైతన్యం రావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'వరల్డ్ హిందూ లయన్స్' వ్యవస్థాపకుడు పెరిక సురేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న క్రీడాపోటీల పోస్టర్‌ను బర్కత్‌పుర కార్యాలయంలో కేంద్రమంత్రి గురువారం ఆవిష్కరించారు. ఈ క్రీడల్లో పాల్గొనే యువకులు 9347777794, 7013720903 నంబర్లో పేర్లను నమోదు చేసుకోవాలని పెరిక సురేశ్ విజ్ఞప్తి చేశారు.

– కాచిగూడ, ఫిబ్రవరి 15

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను పేరు ప్రకటించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ గాంధీనగర్‌కు చెందిన నాయకులు అన్నారు. గురువారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు మారిశెట్టి నర్సింగ్ రావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్ బాబు, బాబ్జీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్, నవీన్, మోహన్, రమేశ్, నరేందర్ తదితరలు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, ఫిబ్రవరి15

18 నుంచి దయానంద సరస్వతి జయంతి వేడుకలు

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 15: తెలంగాణలో రెండేళ్ల పాటు మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వార్షిక వేడుకల కేంద్ర ప్రభుత్వ కమిటీ తెలంగాణ ఆర్యసమాజ్ సభ్యుడు డాక్టర్ డి.ధర్మతేజ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సుల్తాన్‌బజార్‌లోని ఆర్యసమాజ్‌లో ఆయనతో పాటు సభ్యులు నరేంద్ర ఆర్య, భక్తరాంలతో కలిసి మాట్లాడారు. దయానంద సరస్వతి జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18న ఘనంగా నిర్వహిస్తున్నామని, నిజాం కళాశాల నుంచి రవీంద్రభారతి వరకు ర్యాలీని నిర్వహించిన అనంతరం రవీంద్రభారతిలో సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ర్యాలీని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ జెండా ఊపి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

డీఎంసీగా బాధ్యతలు స్వీకరణ

డీఎంసీ ఖాదర్ మోహినుద్దిన్

ముషీరాబాద్, ఫిబ్రవరి 15: జీహెచ్ఎంసీ సర్కిల్-15(ముషీరాబాద్) డిప్యూటీ కమిషనర్‌గా ఖాదర్ మోహినుద్దిన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సర్కిల్-15 డీఎంసీగా పని చేసిన తిప్పర్తి యాదయ్య బదిలీపై హయత్‌నగర్ సర్కిల్‌కు వెళ్లగా ఆయన స్థానంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సూపరిండెంట్‌గా పని చేస్తున్న ఖాదర్ మోహినుద్దిన్ ప్రమోషన్‌లో భాగంగా సర్కిల్-15 డీఎంసీగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమావేశమై సర్కిల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి, ఇతర పనులు, శాఖల పనితీరును సమీక్షించారు. కాగా సర్కిల్-15 టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా పనిచేస్తున్న రమేశ్ కూకట్‌పల్లి సర్కిల్‌కు బదిలీ అయ్యారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 15: విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వక్తలు సూచించారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో గురువారం విద్యార్థుల కోసం 'దంత వైద్య శిబిరం'ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ముదిగొండ భవానీ, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.విజయేందర్‌కుమార్ వైద్య శిబిరంను ప్రారంభించారు. డాక్టర్ స్నేహ, డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు దంత పరీక్షలకు నిర్వహించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ (యూనిట్ 1,2,3) కుమారస్వామి, శ్రీధర్, బి.మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is here by informed that my client **Smt. Myakala Uma W/o. Mallesh**, R/o. 12-11-1684/72/A, Warasiguda, Secunderabad is the owner House bearing no. 12-11-1922 together with land admeasuring 80 Sq. Yds, situated at Ward No.12, Block No. 11, Warasiguda, Secunderabad having purchased the same vide Registered Sale Deed bearing document No.497 of 2018 dated 12-02-2018 from Mr Mohammed Samiuddin who had in turn acquired the same vide Registered Sale Deed bearing document No.2450 of 2013 dated 06-09-2013 and Regd. Gift Deed No. 197 of 2010 from Mrs. Ahmadi Bee who had in turn purchased the same vide Registered Sale Deed bearing document No. 890 of 2009 dated 05-05-2009 from Mohammed Yousuf which was reregistered before SRO of Maredpally.

It is further informed that Mr Mohammed Sami Uddin vendor of my client has lost her **original Link documents bearing Registered Sale Deed document 890 of 2009** registered at SRO Marredpally and has issued a public notice on 02-02-2018 and the same was published in ETEMAAD Urdu Daily.Now my client is calling objections,claims, right, lien,or title if any over the said property through this public notice.

Further it is informed that, any person finding the above mentioned documents may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone. If any person/(s) having any objections,claims, right, lien, title over the said property may please contact the under signed within **07 days** from the date of publication of this notice with relevant documents in support of their claim, As otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- K. Ram Ratan Reddy, Advocate
#A 4/B, Ground Floor, Vikrampuri Colony,
Secundrabad-500009.Telangana
Cell: 9390399911 & 9393099911
Email:K3r.advocate@gmail.com